సాక్షి

శ్రీసత్యసాయి జిల్లా

శనివారం । 17 । ఫిబ్రవరి । 2024

I



'రాప్తాడు'లో ట్రాఫిక్ మళ్లింపు

సీఎం వైఎస్ జగన్ పర్యటన నేపథ్యంలో రాప్తాడు మార్గంలో ట్రాఫిక్ మళ్లించినట్లు ఎస్పీ అన్బురాజన్ తెలిపారు. 8లో



టమాట కిలో రూ.13

అనంతపురం శివారు కక్కలపల్లి మండీలో శుక్రవారం కిలో టమాట గరిష్ట ధర రూ.13 పలికింది. కనిష్టం రూ.6, సరాసరి రూ.10 ప్రకారం క్రయ విక్రయాలు జరిగాయి.



జిల్లాలో శుక్రవారం ఉష్ణోగ్రతలు స్థిరంగా నమోదయ్యాయి. ఉదయం చలి వేళ కొనసాగింది. తూర్పు దిశగా గంటకు 6 నుంచి 10 కి.మీ వేగంతో గాలి వీచింది.

సర్వం సిద్ధం



- 110 ఎకరాల్లో బహిరంగ సభ
- తుది దశకు చేరుకున్న వేదిక నిర్మాణం
- సీఎం జగన్ పర్యటనకు భారీ బందోబస్తు
- ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి, కో ఆర్డినేటర్



రాప్తాడు ఆటోనగర్ వద్ద రూపుదిద్దుకున్న 'సిద్ధం' బహిరంగ సభా వేదిక

రాప్తాడు: సార్వత్రిక ఎన్నికల్లో అన్ని స్థానాలూ కైవసం చేసుకునే దిశగా వైఎస్సార్‌సీపీ శ్రేణులను కార్యోన్ముఖులను చేసేందుకు రాయలసీమ ప్రాంతానికి సంబంధించి ఈ నెల 18న జరిగే 'సిద్ధం' బహిరంగ సభకు రాప్తాడులో సర్వం సిద్ధం చేస్తున్నారు. రాష్ట్ర చరిత్రలో అత్యంత భారీ బహిరంగ సభగా దీన్ని నిర్వహించేందుకు 110 ఎకరాల సువిశాల విస్తీర్ణంలో ఏర్పాట్లు చకచకా జరుగుతున్నాయి. ఉమ్మడి వైఎస్సార్, చిత్తూరు, కర్నూలు, అనంతపురం జిల్లాల్లోని 50 నియోజక వర్గాల నుంచి లక్షల సంఖ్యలో పార్టీ కేడర్, అభిమానులు, ప్రజలు తరలిరానున్నారు. వీరందరికీ అవసరమైన తాగునీరు, వైద్యం తదితర సదుపాయాలు కల్పిస్తున్నారు.

ఫ్యాన్ ఆకారంలో వాక్ వే

'సిద్ధం' బహిరంగ సభా వేదిక నిర్మాణం తుది దశకు చేరుకుంది. వేదిక ముందు పార్టీ ఎన్నికల గుర్తు ఫ్యాన్ ఆకారంలో భారీ వాక్ వే రూపుదిద్దుకుంది. సభలో వైఎస్సార్‌సీపీ అధినేత, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రసంగించిన అనంతరం 'వాక్ వే' ద్వారా పార్టీ కేడర్ దగ్గరకు వెళ్లి ప్రత్యేకంగా పలకరించడానికి వీలుగా ఏర్పాట్లు చేశారు. 110 ఎకరాల విస్తీర్ణంలో బహిరంగ సభా వేదికతో పాటు పదుల సంఖ్యలో గ్యాలరీలు నిర్మించారు. నియోజకవర్గాల వారీగా వచ్చే వారందరూ గ్యాలరీలకు చేరుకునేలా సూచిక బోర్డులు ఏర్పాటు చేస్తున్నారు. సభా ప్రాంగణానికి వెనుక భాగంలో హెలిప్యాడ్ సిద్ధం చేశారు. ఇప్పటి వరకు 25కి పైగా పార్కింగ్ ప్రాంతాలు గుర్తించారు.

ఏర్పాట్ల పరిశీలన

రాప్తాడు ఆటోనగర్ సమీపంలో 'సిద్ధం' బహిరంగ సభ ఏర్పాట్లను జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, సీఎం ప్రోగ్రామ్స్ కో–ఆర్డినేటర్, ఎమ్మెల్సీ తలశిల రఘురాం.. రాప్తాడు, అనంతపురం, ధర్మవరం ఎమ్మెల్యేలు తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, అనంత వెంకట్రామిరెడ్డి, కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి, ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డితో కలిసి శుక్రవారం పరిశీలించారు. జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, ఉర్దూ అకాడమీ చైర్మన్ నదీమ్ అహమ్మద్, ఏడీసీసీ బ్యాంకు చైర్మన్ లిఖిత, వైఎస్సార్‌సీపీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య కూడా వీరి వెంట ఉన్నారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ముఖ్య నేతలతో పాటు ఎంపీలు, ఎమ్మెల్యేలు, రాష్ట్ర మంత్రులు, నియోజకవర్గాల సమన్వయకర్తలు పూర్తిస్థాయిలో హాజరుకానున్న నేపథ్యంలో ఏర్పాట్లు పకడ్బందీగా చేయిస్తున్నారు.

కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జోనల్ ఇన్‌చార్జ్ బీసీ రమేష్ గౌడ్, మాజీ ఎమ్మెల్యే యామినీ బాల, ఉమ్మడి జిల్లా గొర్రెలు, మేకల సహకార సొసైటీ చైర్మన్ పసుపుల నరసింహగౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ ఎల్ఎం మోహన్‌రెడ్డి, డిప్యూటీ మేయర్లు కోగటం విజయభాస్కర్‌రెడ్డి, వాసంతి సాహిత్య, వైఎస్సార్‌సీపీ శింగనమల సమన్వయకర్త వీరాంజనేయులు, మార్కెట్‌యార్డ్ చైర్మన్ బెడదూరి గోపాల్‌రెడ్డి, వైస్ ఎంపీపీ బోయ రామాంజనేయులు, 'సిద్ధం' సభ మండల ఇన్‌చార్జ్ చిట్రెడ్డి సత్యనారాయణరెడ్డి, పార్టీ మండల కన్వీనర్ జూటూరు శేఖర్, బీసీ సెల్ నాయకులు పసుపుల ఆది తదితరులు పాల్గొన్నారు.







ఏర్పాట్లు పరిశీలిస్తున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, తలశిల రఘురాం, చిత్రంలో ఎమ్మెల్యేలు తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి తదితరులు, సిద్ధమవుతున్న గ్యాలరీలు, సభా ప్రాంగణం వద్ద ఏర్పాటు చేసిన సిద్ధం కటౌట్లు

పటిష్ట బందోబస్తు చేపట్టాలి



ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్ గౌతమి, చిత్రంలో ఎస్పీ అన్బురాజన్

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జిల్లా పర్యటన నేపథ్యంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని కలెక్టర్ గౌతమి పోలీసు అధికారులను ఆదేశించారు. రాప్తాడులో హెలిప్యాడ్ స్థలంలో జరుగుతున్న ఏర్పాట్లను ఎస్పీ అన్బురాజన్‌తో కలిసి కలెక్టర్ శుక్రవారం పరిశీలించారు. ప్రొటోకాల్ ప్రకారం పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని ఎస్పీకి సూచించారు. హెలిప్యాడ్ స్థలంలో బారికేడ్లు, పార్కింగ్ ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని ఆదేశించారు.

సంయమనంతో విధులు నిర్వర్తించండి

సీఎం పర్యటన సందర్భంగా పోలీసు సిబ్బంది సంయమనంతో విధులు నిర్వర్తించాలని ఎస్పీ అన్బురాజన్ సూచించారు. 'సిద్ధం' సభకు వచ్చే వారికి ఇబ్బంది లేకుండా బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. ప్రజలతో మర్యాదగా నడుచుకోవాలని సూచించారు. ఎవరికి కేటాయించిన విధులను వారు సక్రమంగా చేపట్టాలని, సభకు వచ్చే ప్రతి ఒక్కరినీ క్షుణ్ణంగా తనిఖీ చేయాలని ఆదేశించారు. అనుమతి ఉన్న వాహనాలను మాత్రమే సభా ప్రాంగణం వద్దకు అనుమతించాలన్నారు. కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్, పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

న్యూస్‌రీల్

సార్వత్రిక ఎన్నికలకు ముమ్మర ఏర్పాట్లు

- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి తెలిపిన కలెక్టర్



సమీక్షలో పాల్గొన్న కలెక్టర్, ఎస్పీ

పుట్టపర్తి అర్బన్: సార్వత్రిక ఎన్నికల కోసం జిల్లాలో ఏర్పాట్లు ముమ్మరం చేశామని కలెక్టర్ అరుణ్‌బాబు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్‌కుమార్ మీనాకు తెలిపారు. శుక్రవారం ఎన్నికల ఏర్పాట్లపై ముఖేష్ కుమార్ మీనా అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పెండింగ్ క్లెయిమ్‌ల పరిష్కారం, అధికారులకు శిక్షణ, పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులు, కీలకమైన ప్రాంతాల్లో చెక్ పోస్టుల ఏర్పాటు, సి–విజిల్, సువిధ మొబైల్ యాప్ తదితర అంశాలపై దిశానిర్దేశం చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో 1,561 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామని, ఆయా కేంద్రాల వద్ద ర్యాంపులు, వీల్ చైర్‌లు, విద్యుత్, తాగునీరు తదితర మౌలిక వసతుల కల్పనకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. అలాగే నియోజకవర్గాల వారీగా ఎపిక్ కార్డులు పంపిణీ చేస్తున్నామన్నారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బందికి శిక్షణ కార్యక్రమాలు పూర్తి చేశామని, సమస్యాత్మక ప్రదేశాలు, పోలీస్ ఫోర్స్, వీడియో గ్రఫీ, మైక్రో అబ్జర్వర్ల నియామకం చేపట్టామన్నారు. ఎస్పీ మాధవరెడ్డి మాట్లాడుతూ, సరిహద్దులో తనిఖీలు ముమ్మరం చేశామని, సమస్యాత్మక ప్రాంతాలపై నిఘా పెంచామన్నారు. వీసీలో జేసీ అభిషేక్‌కుమార్, పెనుకొండ సబ్ కలెక్టర్ అపూర్వ భరత్, డీఆర్ఓ కొండయ్య, ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

'గిరిజన గురుకుల' ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోండి



అనంతపురం రూరల్: గుత్తి మండలం గొల్లలదొడ్డి(సేవాగఢ్) గిరిజన గురుకుల పాఠశాలలో 2024–25 విద్యా సంవత్సరానికి సంబంధించి ఐదో తరగతిలో ప్రవేశాలు, వివిధ తరగతుల్లో ఖాళీల భర్తీకి అర్హులైన విద్యార్థులు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి రామాంజనేయులు తెలిపారు. ఈ మేరకు ఆయన శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఐదో తరగతిలో 80 సీట్లు, ఆరో తరగతిలో 47, ఏడో తరగతిలో 20 సీట్లు, తొమ్మిదో తరగతిలో 11 సీట్లు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. ఇందులో ఎస్టీ విద్యార్థులకు 75 శాతం, ఎస్సీలకు 12 శాతం, బీసీలకు 5 శాతం, ఓసీలకు 2 శాతం, ఏజెన్సీ ఎంప్లాయీస్ కోటా విద్యార్థులకు 3 శాతం సీట్లు కేటాయించామని వెల్లడించారు. ఉమ్మడి అనంతపురం జిల్లా విద్యార్థులు ఏప్రిల్ 10 లోపు www.aptwgurukulam.ap.gov.in వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు ఏప్రిల్ 21న రాత పరీక్ష ఉంటుందని తెలిపారు. మరిన్ని వివరాలకు 954265588, 9550655840, 8341603090 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

నిరుద్యోగ యువతకు శిక్షణ, ఉపాధి అవకాశాలు



హిందూపురం: నిరుద్యోగ యువతకు ఉచితంగా శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించేందుకు స్కిల్ హబ్‌లో నూతన కోర్సులు నిర్వహిస్తున్నారు. ఆసక్తిగల వారు దరఖాస్తు చేసుకోవాలని స్థానిక ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ హరీష్, జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి అబ్దుల్ ఖయ్యూం ఒక ప్రకటనలో తెలిపారు. కొత్తగా కస్టమర్ కేర్ ఎగ్జిక్యూటివ్ (దేశీయ నాన్ వాయిస్), అసోసియేట్ కస్టమర్ కేర్ (వాయిస్, నాన్ వాయిస్) కోర్సులు ప్రారంభిస్తున్నామని తెలిపారు. పది, ఇంటర్, డిగ్రీ పాస్ లేదా ఫెయిల్ ఆపై చదివిన వారు అర్హులన్నారు. కోర్సు కాలం నాలుగు నెలలు ఉంటుందని, శిక్షణ అనంతరం ఉద్యోగ అవకాశాలు కూడా కల్పిస్తామన్నారు. ఆసక్తి గల వారు స్కిల్ హబ్ కోఆర్డినేటర్‌ను 9966682246 నంబరులో సంప్రదించవచ్చని సూచించారు.

పాడిరైతులకు అండగా ఉంటాం

- 'అమూల్'కు పాలుపోస్తే లీటర్‌కు రూ.5 అదనం
- జిల్లాలో 'జగనన్న పాలవెల్లువ'ను విస్తరింపజేయాలి
- అగ్రి అడ్వయిజరీ బోర్డు సమావేశంలో జేసీ అభిషేక్‌కుమార్



మాట్లాడుతున్న అవుటాల రమణారెడ్డి, చిత్రంలో జేసీ అభిషేక్‌కుమార్

పుట్టపర్తి అర్బన్: పాడిరైతులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు అవుటాల రమణారెడ్డి అధ్యక్షతన జిల్లా స్థాయి వ్యవసాయ సలహా మండలి సమావేశం జరిగింది. సమావేశం ప్రారంభం కాగానే ఇటీవల మృతి చెందిన అనంతపురం జిల్లా వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు రాజశేఖరరెడ్డి మృతికి నివాళిగా రెండు నిమిషాల మౌనం పాటించారు. అనంతరం జేసీ మాట్లాడుతూ... జిల్లాలో వ్యవసాయంతో పాటు పాడిపరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటోందన్నారు. 'జగనన్న పాల వెలువ' కార్యక్రమం ద్వారా 'అమూల్'కు పాల సేకరణపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పాల సేకరణకు ఎలాంటి ఇబ్బందుల్లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో పాల ఉత్పత్తిదారులతో సమావేశాలు నిర్వహించి 'అమూల్'కు పాలు పోయడం ద్వారా లీటర్‌పై రూ.5 అదనంగా వచ్చే అవకాశం ఉందన్న విషయం తెలియజేయాలన్నారు. అలాగే పాల సేకరణలో రవాణాకు సంబంధించి ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. పాడిరైతులకు డీసీసీబీ ద్వారా రుణాలు మంజూరయ్యేలా చూడాలన్నారు. అనంతరం వ్యవసాయ అనుబంధ శాఖల ఆధ్వర్యంలో అమలవుతున్న పథకాలపై సమీక్షించారు. రబీలో ఈ–క్రాప్ బుకింగ్ పూర్తి చేయాలని, కౌలు రైతులకు పంట రుణాలు మంజూరు చేయాలని, జిల్లాలో కృషి విజ్ఞాన కేంద్రం ఏర్పాటుకు అనువైన స్థలం సేకరించాలని, వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో కిసాన్‌మేళా నిర్వహించాలని ఆదేశించారు.

సూక్ష్మ సేద్య పరికరాలు వెంటనే అందజేయాలి

ఏపీఎంఐపీ ద్వారా సూక్ష్మ సేద్య పరికరాల కోసం దరఖాస్తు చేసుకుని తమవంతు వాటా మొత్తం కట్టిన రైతులందరికీ వెంటనే సూక్ష్మ సేద్య పరికరాలు అందించాలని జిల్లా వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు అవుటాల రమణారెడ్డి కోరారు. వ్యవసాయ అనుబంధ రంగాలను పటిష్టం చేసి రైతులను లాభాలబాటలో నడిపించాలన్నారు. పంటల యాజమాన్యంపై శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులు ఎప్పటికప్పుడు రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ఇటీవల సీఎం వైఎస్ జగన్ కేవీకేకు స్థల సేకరణ చేయాలని ఆదేశాలు జారీ చేశారని, ఇందుకు తగిన స్థలాన్ని కేటాయిస్తే అందులో భవనాలు నిర్మాణాలను చేపడతారన్నారు. ఉద్యాన రైతులకు గ్రామ స్థాయిలో అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని కోరారు. సమావేశంలో జిల్లా ఉద్యానశాఖ అధికారి చంద్రశేఖర్, ఏపీఎంఐపీ పీడీ సుదర్శన్, పట్టు పరిశ్రమ శాఖ జేడీ పద్మమ్మ, పశు సంవర్ధక శాఖ అధికారి శుభదాస్, హెచ్ఎన్ఎస్ఎస్ ఈఈ మురళీ, మైనర్ ఇరిగేషన్ డీఈ గంగాధర్, శాస్త్రవేత్తలు డాక్టర్ రామసుబ్బయ్య, డాక్టర్ వేమన, డాట్ సెంటర్ శాస్త్రవేత్త రవికిశోర్, సభ్యులు కేశవరెడ్డి, సుధీర్‌రెడ్డి, వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సీఎం పర్యటనకు భద్రత కట్టుదిట్టం



విమానాశ్రయంలో ఏర్పాట్లు పరిశీలిస్తున్న కలెక్టర్ అరుణ్‌బాబు, ఎస్పీ మాధవరెడ్డి తదితరులు

- సత్యసాయి విమానాశ్రయంలో ఏర్పాట్లు పరిశీలించి కలెక్టర్, ఎస్పీ

పుట్టపర్తి టౌన్: రాప్తాడు సమీపంలోని ఆటోనగర్ వద్ద ఈనెల 18న నిర్వహించనున్న 'సిద్ధం' సభకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విచ్చేయనుండగా, పుట్టపర్తి విమానాశ్రయంలో భద్రతను కట్టుదిట్టం చేస్తున్నట్లు కలెక్టర్ అరుణ్‌బాబు, ఎస్పీ మాధవరెడ్డి తెలిపారు. శుక్రవారం వారు సత్యసాయి విమానాశ్రయం, పరిసర ప్రాంతాలను పరిశీలించారు. విమానాశ్రయంలో అధికారులతో సమీక్షించి భద్రతపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ అరుణ్‌బాబు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదివారం మధ్యాహ్నం 2.45 గంటలకు పుట్టపర్తి విమానాశ్రయం చేరుకుంటారన్నారు. ఇక్కడి నుంచి 2.55 గంటలకు హెలికాప్టర్‌లో బయలుదేరి రాప్తాడు చేరుకుంటారని, సభ ముగిశాక 5.45 గంటలకు హెలికాప్టర్‌లో సత్యసాయి విమానాశ్రయం చేరుకని 5.55 గంటలకు ప్రత్యేక విమానంలో గన్నవరం బయలుదేరి వెళ్తారన్నారు. ఈ నేపథ్యంలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. సీఎం పర్యటన విధుల్లో ఉండే సిబ్బంది ఎక్కడా చిన్న పొరపాట్లకు తావివ్వకూడదన్నారు. అంబులెన్సులు, ఫైర్ ఇంజన్ వాహనాలు సిద్ధంగా ఉంచాలన్నారు. వీవీఐపీ చాంబర్లు, వాహనాలు, వాహనాలు దారి మళ్లింపుపై దృష్టి సారించాలన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు.

సూర్యప్రభ వాహనంపై

ఖాద్రీశుడు



తిరువీధుల్లో భక్తులకు దర్శమిచ్చిన శ్రీవారు

ఖాద్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో రథ సప్తమి వేడుకలు వైభవంగా జరిగాయి. శుక్రవారం ఉదయం 6 గంటలకే ఖాద్రీశునికి నిత్య కైంకర్యాలు నిర్వహించిన అర్చకులు.. శ్రీవారికి విశేష పుష్పాలంకరణ చేశారు. అనంతరం స్వామివారు శ్రీదేవి, భూదేవి సమేతంగా సూర్యప్రభవాహనంపై కొలువుదీరి తిరుమాడ విధుల్లో విహరిస్తూ భక్తులకు దర్శనమిచ్చారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గోపాలకృష్ణ, ఈఓ శ్రీనివాసరెడ్డి, పాలక మండలి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

కదిరి టౌన్:

'పురం'లో ఐటీ దాడులు

- ప్రముఖ ఫైనాన్సియర్ అశ్విన్ ఇల్లు, కార్యాలయంలో సోదాలు
- కీలకమైన రికార్డులు, పత్రాలు స్వాధీనం



సద్గురు ఫైనాన్స్‌లో తనిఖీలు చేస్తున్న దృశ్యం

హిందూపురం అర్బన్: పట్టణంలోని ప్రముఖ ఫైనాన్సియర్, రియల్ ఎస్టేట్ వ్యాపారి అశ్విన్‌పై ఆదాయపన్ను శాఖ అధికారులు వల విసిరారు. ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉండటం, లెక్కల్లో చూపని రూ.కోట్ల ఆర్థిక లావాదేవీలపై సమాచారం అందడంతో శుక్రవారం మధ్యాహ్నం ఐటీ అధికారులు దాడులు చేశారు. ఆదాయపు పన్నుశాఖ కర్నూలు అసిస్టెంట్ జాయింట్ కమిషనర్ అనిష్క, స్థానిక ఐటీ అధికారి ప్రమిధ్ కుమార్, వారి సిబ్బంది మొత్తం 11 మంది రెండు బృందాలుగా విడిపోయి అశ్విన్ ఇంట్లో, అతని ఫైనాన్స్ కార్యాలయం శ్రీసద్గురు ఎంటర్‌ప్రైజెస్‌లో సోదాలు చేశారు. ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన రికార్డులు, పత్రాలు స్వాధీనం చేసుకున్నారు. రాత్రి పొద్దు పోయే వరకూ సోదాలు కొనసాగాయి. సోదాల సమయంలోనే అశ్విన్ అస్వస్థతకు గురికాగా.. అధికారులు అతని కుటుంబ వైద్యున్ని పిలిపించి చికిత్స చేయించారు. ఇదిలా ఉండగా అశ్విన్ ఇంటిపై, సద్గురు ఎంటర్‌ప్రైజెస్‌పై ఆదాయపన్ను శాఖ అధికారుల దాడుల సమాచారం పట్టణంలో దావానంలా వ్యాపించడంతో అతని వద్ద లావాదేవీలు, చిట్స్‌లో భాగస్వామ్యులుగా ఉన్న వారంతా అప్రమత్తమయ్యారు. తమ పేర్లు బయటకు ఎక్కడ పొక్కుతాయోనని బిక్కుబిక్కుమంటున్నారు.

రూ.5 కోట్లయినా.. ఐదు నిమిషాల్లో రెడీ

అశ్విన్ జిల్లాలోనే పేరుగాంచిన ఫైనాన్సియర్, రియల్ ఎస్టేట్ వ్యాపారి. చిట్ కంపెనీ నిర్వాహకుడు. రాయలసీమ జిల్లాల్లోని ప్రముఖ కంపెనీల యజమానులకు, వర్తకులకు, రియల్ ఎస్టేట్ వ్యాపారులకు ఫైనాన్స్ ఇవ్వడం అతని వృత్తి. రూ.5 కోట్లయినా 5 నిమిషాల్లో సమకూర్చగల సమర్థుడు. అప్పుకోసం వచ్చే వారి నుంచి భూములు, భవనాలు తాకట్టుగా ఉంచుకుని పెద్ద ఎత్తున అప్పులు ఇస్తుంటాడు. అంతేకాకుండా తన మిత్ర బృందంతో కలిసి రూ.కోట్ల వ్యవహారాలు సాగిస్తుంటారు. రూ.5 లక్షల మొదలు రూ.25 లక్షల వరకూ ప్రతి నెలా సుమారు రూ.50 కోట్ల వరకూ చీటీలు నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది. అలాగే హిందూపురంలోని బంగారం దుకాణదారులకు, పట్టుచీరల వ్యాపారులకు భారీ మొత్తంలో అప్పులు ఇచ్చినట్లు తెలుస్తోంది. ఈ వ్యవహారాలన్నింటిపైనా ఆదాయ పన్ను శాఖ అధికారులు ఆరా తీస్తున్నారు.

క్లుప్తంగా

కలుషిత ఆహారం తిని మేకలు మృతి



మృతి చెందిన మేకలను చూపుతున్న బాధితుడు

అమరాపురం: కలుషిత ఆహారం తిని స్థానిక పాత ఎస్సీ కాలనీలో ఓబులప్పకు చెందిన మేకలు మృతి చెందాయి. ఇంట్లో మిగిలిన అన్నాన్ని శుక్రవారం మేకలకు ఆహారంగా వేసినట్లు ఓబులప్ప తెలిపాడు. ఈ అన్నాన్ని తిన్న నాలుగు మేకలు కడుపు ఉబ్బరమై బాధపడుతుండడం గమనించిన ఆయన వెంటనే వెటర్నరీ అసిస్టెంట్ శ్రీధర్‌కు తెలిపారు. ఆయన అక్కడకు చేరుకునేలోపు నాలుగు మేకలూ మృతి చెందాయి. మరో 30 మేకలకు ముందస్తుగా మందు వేశారు. నాలుగు మేకల మృతితో రూ.50వేలు నష్టపోయినట్లు బాధిత కాపరి వాపోయాడు.

ఘనంగా చైనీస్ నూతన సంవత్సర వేడుకలు



వేడుకలను ప్రారంభిస్తున్న ఆర్‌జే రత్నాకర్ రాజు, చక్రవర్తి

ప్రశాంతి నిలయం: చైనీస్ నూతన సంవత్సర వేడుకలు ప్రశాంతి నిలయం వేదికగా శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని సత్యసాయి సెంట్రల్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్‌జే రత్నాకర్‌రాజు, సత్యసాయి గ్లోబల్ కౌన్సిల్ చైర్మన్ చక్రవర్తి ప్రారంభించారు. ఈ సందర్భంగా సత్యసాయి మహాసమాధిని సర్వాంగ సుందరంగా అలంకరించారు. సాయికుల్వంత్ సభా మందిరంలోకి సత్యసాయి చిత్రపటాన్ని చైనీస్ సత్యసాయి భక్తులు ఊరేగింపుగా తీసుకువచ్చారు. అనంతరం సత్యసాయిని కీర్తిస్తూ చైనీస్ సంగీత విద్వాంసుడు చాంగ్ చూయ్ సెన్ నిర్వహించిన కచేరీ భక్తులను అలరించింది. డ్రాగన్ డ్యాన్స్‌తో విద్యార్థులు ఆకట్టుకున్నారు.



డ్రాగన్ డ్యాన్స్‌తో ఆకట్టుకుంటున్న విద్యార్థులు

రాప్తాడు మార్గంలో ట్రాఫిక్ మళ్లింపు

- ప్రత్యామ్నాయ మార్గాలు చూపించాం, సహకరించాలి : అనంత ఎస్పీ అన్బురాజన్



అనంతపురం: ఈ నెల 18న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి రాప్తాడు పర్యటన నేపథ్యంలో ట్రాఫిక్‌ను మళ్లించినట్లు అనంతపురం జిల్లా ఎస్పీ అన్బురాజన్ తెలిపారు. శుక్రవారం రాత్రి ఆయన మాట్లాడుతూ.. వాహనదారులకు, ప్రజలకు ప్రత్యామ్నాయ మార్గాలు చూపించామని, ఇందుకు అందరూ సహకరించాలని కోరారు. వాహనాల రాకపోకల మళ్లింపు ప్రదేశాలలో 'ట్రాఫిక్ డైవర్షన్' వివరాలను తెలియజేస్తూ ఫ్లెక్సీలు కూడా ఏర్పాటు చేశారన్నారు. సీఎం వైఎస్ జగన్ పర్యటన రోజున పంగల్ రోడ్డు, కలెక్టరేట్, ముసలమ్మ కట్ట, ఎన్టీఆర్ మార్గాలు వాహనాల రాకపోకలతో రద్దీగా ఉండే అవకాశం ఉంటాయని, ఈ నేపథ్యంలో ఆయా మార్గాల్లోని స్థానికులు అప్రమత్తంగా ఉంటూ ప్రత్యామ్నాయ రహదారుల ద్వారా గమ్యస్థానాలు చేరుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల శంఖారావం 'సిద్ధం' సభకు తరలి వచ్చే వారి వాహనాలను నిలిపేందుకు మొత్తం 16 పార్కింగ్ పాయింట్లను ఎంపిక చేసినట్లు తెలిపారు. వాహనాలలో వచ్చిన వారు ఆయా పార్కింగ్ ప్రదేశాల్లో ఉంచి కాలినడకన సభా వేదిక వద్దకు చేరుకోవాల్సి ఉంటుందన్నారు.

ప్రత్యామ్నాయ మార్గాలు ఇవే...

- బెంగళూరు నుంచి అనంతపురం మీదుగా హైదరాబాద్‌వైపు వెళ్లే వాహనాలు (అత్యవసర సేవల వాహనాలు మినహా) శ్రీసత్యసాయి జిల్లా మామిళ్లపల్లి వద్ద మళ్లించారు. మామిళ్లపల్లి నుంచి కనగానపల్లి, నూతిమడుగు, కళ్యాణదుర్గం, అనంతపురం మీదుగా 44వ జాతీయ రహదారిపైకి చేరుకోవాల్సి ఉంటుంది.
- హైదరాబాద్ నుంచి అనంతపురం మీదుగా బెంగళూరు వైపు వెళ్లే వాహనాలను అనంతపురం రూరల్ మండలం సోములదొడ్డి వద్ద మళ్లించారు. సోములదొడ్డి, తడకలేరు, గుత్తి రోడ్డు, ఎన్టీఆర్ మార్గ్, బుక్కరాయసముద్రం, నార్పల, బత్తలపల్లి, ధర్మవరం, మామిళ్లపల్లి వద్ద 44వ జాతీయ రహదారిపైకి చేరుకోవాల్సి ఉంటుంది.
- చెన్నై, కదిరి వైపు నుంచి ఫంగల్ రోడ్డు మీదుగా 44వ జాతీయ రహదారిపైకి చేరుకునే వాహనాలు శ్రీసత్యసాయి జిల్లా బత్తలపల్లి వద్దనే మళ్లించారు. బత్తలపల్లి నుంచి నార్పల, బుక్కరాయసముద్రం, ఎన్టీఆర్ మార్గ్, గుత్తిరోడ్డు, తడకలేరు, సోములదొడ్డి వద్ద 44వ జాతీయ రహదారిపైకి చేరుకోవాల్సి ఉంది.
- హైదరాబాద్ నుంచి అనంతపురం మీదుగా కదిరి, చెన్నై వైపు ప్రయాణించే వాహనాలను సోములదొడ్డి నుంచి తడకలేరు, గుత్తిరోడ్డు, ఎన్టీఆర్ మార్గ్, బుక్కరాయసముద్రం, నార్పల, బత్తలపల్లి మీదుగా మళ్లించారు.

వాహనాల పార్కింగ్ పాయింట్లు ఇవే...

- చిత్తూరు, నంద్యాల, అన్నమయ్య, వైఎస్సార్ జిల్లాలతో పాటు కదిరి ప్రాంతం నుంచి సిద్ధం సభకు వచ్చే వారు ఆటో నగర్ వెనుక, నాటుకోడి రెస్టారెంట్ వద్ద, రాప్తాడులోని ఆర్టీటీ ఫీల్డ్ కార్యాలయం ఎదురుగా, రాప్తాడులోని సెరికల్చర్ కార్యాలయం సమీపంలో, రాప్తాడు రైల్వే ట్రాక్ వద్ద, గంగులకుంట రైల్వేగేట్ వెంచర్ సమీపంలో, ఫ్లై ఓవర్ సమీపంలోని డ్రిప్ ఫ్యాక్టరీ వద్ద, కందుకూరు మార్గంలోని పార్కింగ్ పాయింట్లలో వాహనాలను నిలపాల్సి ఉంది.
- కర్నూలు, గుత్తి, గుంతకల్లు, ఉరవకొండ, కళ్యాణదుర్గం, రాయదుర్గం ప్రాంతాల నుంచి వచ్చే వారు 44వ జాతీయ రహదారిపై ఐచర్ షోరూం, హెచ్‌పీ పెట్రోల్‌బంక్ , 44వ జాతీయ రహదారిపై గాయత్రి మిల్క్ డెయిరీ వద్ద వాహనాలను నిలపాల్సి ఉంటుంది.
- హిందూపురం, మడకశిర, పెనుకొండ, ధర్మవరం వైపు నుంచి వచ్చే వారు 44వ జాతీయ రహదారిపై రాప్తాడులోని ఐచర్ షోరూమ్ ఎడమ వైపు, ఎన్‌హెచ్ 44 ఎదురుగా, ఆటోనగర్ ఎదురుగా వాహనాలు నిలపాల్సి ఉంటుంది.
- వీఐపీల అన్ని రకాల వాహనాల కోసం రాప్తాడులోని వై జంక్షన్ సచివాలయం, గంగలకుంట రోడ్డులో కుడివైపున ఉన్న ముత్యాలమ్మ ఆలయం వద్ద పార్కింగ్ సౌకర్యం కల్పించారు.

మానవత్వం చాటుకున్న 'శాంత'మూర్తి

- రోడ్డు ప్రమాద బాధితులను సకాలంలో ఆస్పత్రికి చేర్చిన హిందూపురం పార్లమెంట్ నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త శాంతమ్మ



క్షతగాత్రుడిని తన వాహనం నుంచి దింపి ఆస్పత్రిలోకి పిలుచుకెళుతున్న శాంతమ్మ

మడకశిర రూరల్: రక్త గాయాలతో రోడ్డుపై పడిపోయిన వారిని గోల్డెన్ హవర్‌లోపు ఆస్పత్రికి చేర్చి వారి ప్రాణాలను హిందూపురం పార్లమెంట్ నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త శాంతమ్మ కాపాడారు. వివరాలు... మడకశిర మండలం బుళ్లసముద్రం సమీపంలో జాతీయ రహదారిపై శుక్రవారం ఉదయం రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. గుడిబండ మండలం మోపురుగుంట గ్రామానికి చెందిన శంకరప్ప, ఆయన మనవడు అభిలాష్ ద్విచక్ర వాహనంపై మడకశిరకు వెళుతుండగా వెనుక నుంచి ద్విచక్ర వాహనంపై వచ్చిన అరుణ్ ఢీకొన్నాడు. ఘటనలో ముగ్గురూ తీవ్ర రక్త గాయాలతో రోడ్డుపై పడిపోయారు. అదే సమయంలో అటుగా వచ్చిన శాంతమ్మ... క్షతగాత్రులను గమనించి వెంటనే తన వాహనాన్ని ఆపి బాధితులను ఎక్కించుకుని సకాలంలో మడకశిరలోని ప్రభుత్వాస్పత్రికి చేర్పించారు. దగ్గరుండి వారికి వైద్యసేవలు అందేలా చర్యలు తీసుకున్నారు. బాధితుల ఆరోగ్య పరిస్థితిపై వైద్యులతో ఆరా తీసి, వారికి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. ఈ సందర్భంగా సకాలంలో తమకు వైద్యసేవలు అందేలా కృషి చేసిన శాంతమ్మకు బాధితులు కృతజ్ఞతలు తెలిపారు.

రాష్ట్ర సరిహద్దుల్లో అక్రమ రవాణాకు అడ్డుకట్ట



సమావేశంలో పాల్గొన్న జేసీ అభిషేక్‌కుమార్

పుట్టపర్తి అర్బన్: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో రాష్ట్ర సరిహద్దులో అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలని ఆంధ్ర, కర్ణాటక రాష్ట్రాల అధికారులు నిర్ణయించారు. ఈ మేరకు కర్ణాటకలోని చిక్కబళ్లాపురం కలెక్టరేట్‌లో ఆ జిల్లా కలెక్టర్ రవీంద్ర ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన అంతరాష్ట్ర బోర్డర్ కో–ఆర్డినేషన్ కమిటీ సమావేశంలో తీర్మానించారు. సమావేశంలో చిక్కబళ్లాపురం ఎస్పీ నగేష్, శ్రీసత్యసాయి జిల్లా జేసీ అభిషేక్ కుమార్, సెబ్ సూపరింటెండెంట్ సుబ్రహ్మణ్యం, హిందూపురం డీఎస్పీ కంజాక్షన్ తదితరులు పాల్గొన్నారు. బోర్డర్ చెక్‌పోస్టుల్లో చేపట్టాల్సిన చర్యలపై చర్చించారు. నగదు, మద్యం, విలువైన ఆభరణాలు, గిఫ్టులు తదితరాలు ఏపీ సరిహద్దు చెక్‌పోస్టులు దాటి వెళ్లకుండా పటిష్ట బందోబస్తు నిర్వహించేలా చర్యలు తీసుకోనున్నట్లు ఈ సందర్భంగా అధికారులు వెల్లడించారు.

మోడల్ ఫౌండేషన్ స్కూల్ ఎంపికకు పరిశీలన



నాయనిపల్లి పాఠశాలను పరిశీలిస్తున్న రాష్ట్ర బృందం

లేపాక్షి: జిల్లాలో మోడల్ ఫౌండేషన్ స్కూల్ ఎంపికకు లేపాక్షి మండలం మండలంలోని నాయనిపల్లి ప్రాథమికోన్నత పాఠశాలను రాష్ట్ర బృందం శుక్రవారం పరిశీలించింది. బృందంలో ప్రథమ్ స్టేట్ కో–ఆర్డినేటర్ సూరిబాబు, డిస్ట్రిక్ కో–ఆర్డినేటర్ శ్రీనివాసులు ఉన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 40 మోడల్ ఫౌండేషన్ స్కూల్‌లను ఎంపిక చేయాల్సి ఉండగా రూరల్ ఏరియా విభాగం నుంచి జిల్లాలోని ఓ పాఠశాలను ఎంపిక చేయనున్నారు. ఈ నేపథ్యంలో నాయనిపల్లి ప్రాథమికోన్నత పాఠశాలను పరిశీలించినట్లు ఎంఈఓ నాగరాజు తెలిపారు. వారి వెంట సమగ్ర శిక్ష జిల్లా విద్య విషయాక పర్యవేక్షణ అధికారి మహేంద్రరెడ్డి, మండల విద్యాశాఖ అధికారి–2 కుళ్లాయప్ప, ప్రధానోపాధ్యాయుడు ఇలియాజ్, పాఠశాల సిబ్బంది, ఐసీడీఎస్ సిబ్బంది ఉన్నారు.

భువనేశ్వరి సాక్షిగా విభేదాలు బట్టబయలు

- ఒక వర్గంపై మరో వర్గం విమర్శలు
- మడకశిర, పుట్టపర్తి, పెనుకొండలో బహిర్గతం
- టీడీపీలో తారస్థాయికి చేరిన గ్రూపు తగాదాలు

సాక్షి, పుట్టపర్తి: తెలుగుదేశం పార్టీలో గ్రూపు తగాదాలు రోజురోజుకూ ఎక్కువ అవుతున్నాయి. పంచాయతీ స్థాయి నుంచి నియోజకవర్గం వరకు వర్గ పోరు కొనసాగుతోంది. ఒక వర్గంపై మరో వర్గం పెత్తనం చెలాయించాలని చూస్తుండటంతో విభేదాలు తారస్థాయికి చేరాయి. శ్రీసత్యసాయి జిల్లాలో ఏ నియోజకవర్గం పరిశీలించినా.. వేరు కుంపట్లు కనిపిస్తున్నాయి. నేతలు పరస్పరం విమర్శలు చేసుకుంటున్న క్రమంలో ఎవరి వెంట నడవాలనే దానిపై స్పష్టత లేక చాలా మంది టీడీపీకి టాటా చెబుతున్నారు. ఇప్పటికే చాలా గ్రామాల్లో టీడీపీ ఖాళీ అయ్యింది. ధర్మవరం, పెనుకొండ, పుట్టపర్తి, మడకశిర నియోజకవర్గాల్లో 'తమ్ముళ్ల' తగాదాలు నిత్యం వెలుగు చూస్తున్నాయి. చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి ఈ నెల 13, 14, 15 తేదీల్లో శ్రీ సత్యసాయి జిల్లాలో పర్యటించారు. ఇటీవల చనిపోయిన టీడీపీ కార్యకర్తలను పరామర్శించేందుకు వచ్చినట్లు తెలిపారు. అయితే ఆమెతో మాట్లాడటానికి.. పూలమాల వేయడానికి.. విమానాశ్రయంలో కరచాలనం చేసేందుకు టీడీపీలోని పెత్తందార్లు మాత్రమే ఫొటోలకు ఫోజులు ఇచ్చారనే విమర్శలు ఉన్నాయి. జిల్లా పర్యటనలో భువనేశ్వరి ఉండగానే.. ఆ పార్టీ నాయకుల మధ్య గొడవలు వెలుగు చూడటం గమనార్హం. భువనేశ్వరి పెనుకొండ పర్యటనలో భాగంగా నియోజకవర్గ ఇన్‌చార్జ్ బీకే పార్థసారథి కంటే సవితమ్మ ఎక్కువ హడావుడి చేసింది. దీంతో బీకే వర్గీయులు జీర్ణించుకోలేకపోయారు. ఇన్‌చార్జిని కాదని.. సవితమ్మకు ప్రాధాన్యం ఇవ్వడాన్ని వారు తప్పుబట్టారు. ఎస్సీ రిజర్వుడు స్థానమైన మడకశిరలో భువనేశ్వరి పర్యటన సందర్భంగా దళితులను వెనక్కి నెట్టి.. గుండుమల తిప్పేస్వామి అన్నీ తానై వ్యవహరించడం విమర్శలకు దారి తీసింది. దళితులకు టీడీపీలో ప్రాధాన్యం ఇవ్వడం లేదని, డబ్బు ఉన్న వారికే పెత్తనం కట్టబెడుతున్నారంటూ ఓ వర్గం అధిష్టానంపై అసంతృప్తిగా ఉంది. రాప్తాడు పర్యటనలో భువనేశ్వరి వెంట పరిటాల శ్రీరామ్, పరిటాల సునీత ఉన్నారు. దీంతో శ్రీరామ్ ధర్మవరం వైపు ఎందుకొస్తారనే భావనతో చాలా మంది టీడీపీ వీడుతున్నారు. రోజుకో వార్డు చొప్పున టీడీపీ ఖాళీ అవుతుండటం గమనార్హం. పుట్టపర్తిలోనూ వర్గపోరు బహిర్గతమైంది. మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డికి వ్యతిరేకంగా ఉన్న వర్గం ఏకంగా ఎన్నికల ప్రచారం చేస్తోంది. ఆ వర్గానికి అక్కడక్కడా పల్లె వర్గీయులు అడ్డు తగులుతున్నారు. అభ్యర్థిని ప్రకటించకుండానే ప్రచారం ఏంటని.. గొడవకు దిగుతున్నారు.

ఆంధ్రా రంజీ జట్టుకు దత్తారెడ్డి



అనంతపురం: అనంతపురం జిల్లాకు చెందిన యువ క్రికెటర్ మచ్చా దత్తారెడ్డి ఆంధ్రా రంజీ జట్టుకు ఎంపికయ్యాడు. ఈ మేరకు ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.ఆర్.గోపీనాథరెడ్డి జిల్లా క్రికెట్ అసోసియేషన్‌కు అధికారికంగా సమాచారమందించారు. 19 సంవత్సరాల 4 నెలల వయసులోనే రంజీ క్రికెట్‌కు ఎంపికైన తొలి రాయలసీమ క్రీడాకారుడిగా దత్తారెడ్డికి గుర్తింపు దక్కింది. అండర్–19లో ఆంధ్రా జట్టు తరఫున రెండు సెంచరీలతో 500 పరుగులు చేశాడు. వికెట్ కీపర్‌గా 20కి పైగా క్యాచులు పట్టి, స్టంపింగ్ చేశాడు. దేశంలోనే అత్యున్నత స్ట్రైకర్‌గా ఉన్న ఘనత దక్కించుకున్నాడు. ఆరేళ్లుగా అనేక ఏజ్ గ్రూపుల్లో రాణిస్తున్నాడు. విజయనగరంలో కేరళతో జరిగే ఆంధ్రా రంజీ మ్యాచ్‌లో అరంగేట్రం చేయనున్న దత్తారెడ్డిని ఆర్డీటీ ప్రోగ్రాం డైరెక్టర్ మాంఛోఫెర్రర్, అనంతపురం జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రకాష్‌రెడ్డి, కార్యదర్శి మధుసూదనాచారి, సీనియర్ క్రికెటర్లు అభినందించారు.

వైభవంగా ఉట్ల జాతర



ఉట్లమాను ఎక్కుతున్న యువకుడు

రొద్దం: సుబ్రహ్మణ్య షష్టి సందర్భంగా పెద్దమంతూరు సమీపాన పెన్నానది ఒడ్డున వెలసిన సుబ్రహ్మణేశ్వర స్వామి జాతర ఉత్సవాన్ని శుక్రవారం వైభవంగా నిర్వహించారు. ఉదయం అర్చకులు స్వామివారికి ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. సాయంత్రం 5 గంటలను నుంచి ఉట్ల జాతర నిర్వహించారు. ఉట్లమానుపైనుంచి ఉప్పర కులస్తులు బంకమట్టి పోస్తుండగా దాన్ని అధిరోహించడానికి యువకులు పోటీపడ్డారు. పలువురు కిందపడుతూ మళ్లీ ప్రయత్నిస్తూ అందరినీ నవ్వించారు. చివరకు కురుబ నారాయణ అనే వ్యక్తి ఉట్లమాను అధిరోహించి విజయం సాధించారు. జాతరను తిలకించడానికి ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

వైభవంగా రథసప్తమి వేడుకలు



సూర్యప్రభ వాహనంపై ఊరేగుతున్న లక్ష్మీచెన్నకేశవస్వామి



ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన కేరళ కళాకారులు

ధర్మవరం అర్బన్: రథసప్తమి సందర్భంగా ధర్మవరంలోని లక్ష్మీచెన్నకేశవ స్వామి ఆలయంలో ఏడు వాహనాలపై దేవేరులతో కలసి శ్రీవారు భక్తులకు దర్శనమిచ్చారు. గంటకో వాహనోత్సవం చొప్పున ఏడు వాహన సేవలను నేత్రపర్వంగా నిర్వహించారు. ఆలయ పాలక మండలి అధ్యక్షుడు దాసెట్టి సుబ్రహ్మణ్యం పర్యవేక్షణలో సాగిన ఈ వేడుక ఆద్యంతం తిరుమల ఉత్సవాలను తలపించాయి. ఉదయం 6నుంచి 7 గంటల వరకు సూర్యప్రభ, 8 నుంచి 9 గంటల వరకు శేష వాహనం, 10 నుంచి 11 గంటల వరకు గరుడ వాహనం, 12 నుంచి 1గంట వరకు హనుమంతవాహనం, 3 నుంచి 4 గంటల వరకు కల్పవృక్ష వాహనం, 5 నుంచి 6గంటల వరకు సర్వభూపాల వాహనం, రాత్రి 7 నుంచి 8గంటల వరకు చంద్రప్రభ వాహనంపై ఊరేగిన స్వామి వారిని దర్శించుకుని భక్తులు పులకించిపోయారు. ఉత్సవాల్లో కేరళ చెండ వాయిద్యం, కీలుగుర్రాలు, విచిత్ర వేషధారణలతో కళాకారులు ఆకట్టుకున్నారు. అలాగే శ్రీనివాసనగర్‌లోని లక్ష్మీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ఉదయం సూర్యప్రభ, సాయంత్రం చంద్రప్రభ వాహన సేవలు నిర్వహించారు.

వైఎస్సార్‌సీపీ జిల్లా కమిటీల నియామకం

పుట్టపర్తి టౌన్/అర్బన్: పార్టీ కార్యకలాపాల నిర్వహణ సౌలభ్యం కోసం జిల్లా స్థాయి వైఎస్సార్‌సీపీ కమిటీల నియామకం శరవేగంగా సాగుతోంది. ఈ క్రమంలో శుక్రవారం సీఎం వైఎస్ జగన్ ఆదేశాల మేరకు 12 విభాగాలకు కమిటీ సభ్యులను ప్రకటించారు. ఈ మేరకు పార్టీ అధిష్టానం ఉత్తర్వులు జారీ చేసింది.

- **ఎస్సీ సెల్:** అధ్యక్షుడిగా ఎం.నరసింహులు (కదిరి), ఉపాధ్యక్షులుగా కంబాలప్ప (పెనుకొండ), జి.ప్రసాద్ (మడకశిర). ఎస్.భాస్కర్ (కదిరి), జనరల్ సెక్రటరీలుగా లేపాక్షి తిప్పన్న (హిందూపురం), ఆంజనేయులు (పుట్టపర్తి), సి.గంగాధర్ (కదిరి), సెక్రటరీలుగా ఎ.కవిత (హిందూపురం), కిరణ్ (పెనుకొండ), తిప్పన్న (మడకశిర), ఆదినారాయణ (పుట్టపర్తి), పి.వెంకటరమణ (కదిరి), జాయింట్ సెక్రటరీలుగా ఈ.కేశప్ప (కదిరి), జి.సజ్జప్ప (హిందూపురం), రామాంజి (పెనుకొండ), ఈశ్వర్ (పెనుకొండ), సి.గోవిందప్ప (మడకశిర), జి.ఎం.గోపి (మడకశిర), గంగప్ప (పుట్టపర్తి), రవీంద్ర (పుట్టపర్తి), ఎ.ఆదినారాయణ (కదిరి), ఈ.శ్రీనివాసులు (కదిరి), ఎ. నారాయణ (కదిరి) నియమితులయ్యారు.
- **ఎస్టీ సెల్:** అధ్యక్షుడిగా తిరుపాల్‌నాయక్ (పుట్టపర్తి) ఉపాధ్యక్షుడిగా ఈ.రామునాయక్ (కదిరి), జనరల్ సెక్రటరీలుగా కె.కృష్ణానాయక్ (హిందూపురం), శంకర్‌నాయక్ (పెనుకొండ), శివనాయక్ (మడకశిర), డి.లక్ష్మీనాయక్ (ధర్మవరం), సెక్రటరీలుగా బాలునాయక్ (హిందూపురం), బాబూజీనాయక్ (పెనుకొండ), బి. రఘునాయక్ (కదిరి), వసరాంనాయక్ (మడకశిర), హనుమంత్‌నాయక్ (పుట్టపర్తి), జాయింట్ సెక్రటరీలుగా హిందూపురానికి చెందిన ఎస్.బాలాజీనాయక్, బి.పరబూనాయక్, మడకశిరకు చెందిన డి.నాగరాజుగుప్తా, ఆనంద్, ఎం.దేవరాజ్, రామూనాయక్, పెనుకొండకు చెందిన రంగానాయక్, చంద్రానాయక్, కదిరికి చెందిన రాజూనాయక్, బి.శెట్టినాయక్, పుట్టపర్తి దివాకర్‌నాయక్, సోమ్లానాయక్.
- **బీసీ విభాగం:** అధ్యక్షుడిగా పొరకల రమణ (పుట్టపర్తి), ఉపాధ్యక్షుడిగా మహేంద్ర (మడకశిర), జనరల్ సెక్రటరీలుగా జాలకృష్ణ (హిందూపురం), జయరాం(పెనుకొండ), రాఘవయ్య(కదిరి), శంకర (పుట్టపర్తి), సెక్రటరీలుగా లక్ష్మీనారాయణ (హిందూపురం), నాగరాజు (పెనుకొండ), రాధాకృష్ణ (కదిరి), వెంకట్రాముడు (పుట్టపర్తి), సంతోష్ (మడకశిర), జాయింట్ సెక్రెటరీలుగా రమేష్ (హిందూపురం), మనోజ్ కుమార్ (హిందూపురం), సురేష్ (పెనుకొండ), హరి (పెనుకొండ), చాకల సంజీవరాయుడు (పెనుకొండ), నాగరాజు (పెనుకొండ), హరికృష్ణ, (కదిరి) , సంజయ్‌బాబు (కదిరి), రమేష్ (పుట్టపర్తి), మధు (పుట్టపర్తి), మమత(మడకశిర), మంజునాథ్ (మడకశిర).
- **క్రిస్టియన్ మైనార్టీ విభాగం:** అధ్యక్షుడిగా నారాయణస్వామి (మడకశిర), ఉపాధ్యక్షుడిగా నారాయణపాల్ (కదిరి), జనరల్ సెక్రటరీలుగా మూర్తి (హిందూపురం), గంగాద్రి, ఎనుములపల్లి (పుట్టపర్తి), హొన్నమ్మ (మడకశిర), సెక్రటరీలుగా నాగేంద్రకుమార్ (హిందూపురం), జాషనాయక్ (కదిరి), అబ్రహాం (పుట్టపర్తి), కవిత (మడకశిర), జాయింట్ సెక్రెటరీలుగా బాలకృష్ణ (హిందూపురం), నరసింహులు (హిందూపురం), విజయ్‌కుమార్ (కదిరి), కిరణ్‌కుమార్ (కదిరి), మృత్యుంజయరావు (పుట్టపర్తి), సుధాకర(పుట్టపర్తి), చంద్రపాల్ (మడకశిర), రామచంద్రప్ప (మడకశిర), బోయజు (మడకశిర).
- **ముస్లిం మైనార్టీ విభాగం:** అధ్యక్షుడిగా మహబూబ్ బాషా (కదిరి), ఉపాధ్యక్షులుగా తౌసిప్ ఖాన్ (మడకశిర), జనరల్ సెక్రటరీలుగా నౌషాద్ (హిందూపురం), భక్తర్ (పెనుకొండ), మహబూబ్ బాషా (పుట్టపర్తి), అన్వర్‌వలి (కదిరి), సెక్రటరీలుగా నయీముల్లా (హిందూపురం), హిదయ్‌తుల్లా (పెనుకొండ), పొగాకు బాషు (పుట్టపర్తి), ఇంతియాజ్ అహమ్మద్ (మడకశిర), నాసిర్ (కదిరి), జాయింట్ సెక్రెటరీలుగా ముబారక్ ఖాన్ (పెనుకొండ), రజాక్ (పెనుకొండ), అన్వర్‌ఖాన్ (పెనుకొండ), ఇర్ఫాన్(హిందూపురం), నూర్ అహమ్మద్ (హిందూపురం), హరూన్‌బాషా (పుట్టపర్తి), షరీఫ్ (పుట్టపర్తి), బహుద్దీన్ (కదిరి), పీరాసాహెబ్ (కదిరి), నగీన (మడకశిర), ఇక్బాల్‌బాషా (మడకశిర).
- **మహిళా విభాగం:** అధ్యక్షురాలిగా అరుణ అలియాస్ జ్యోతక్క (కదిరి), ఉపాధ్యక్షులుగా నాగలక్ష్మి (మడకశిర), జయమ్మ (పుట్టపర్తి), జనరల్ సెక్రటరీలుగా షేక్ మల్లిక (హిందూపురం), భారతమ్మ (పెనుకొండ), విజయమ్మ (కదిరి), రమాదేవి (ధర్మవరం), సెక్రటరీలుగా ఫరీదాభాను (హిందూపురం), రాజేశ్వరి (మడకశిర), కవితారెడ్డి (పుట్టపర్తి), వెంకటరమణమ్మ (కదిరి), విజయలక్ష్మి (ధర్మవరం), భగీత (ధర్మవరం), జాయింట్ సెక్రెటరీలుగా రాధమ్మ (హిందూపురం), పుష్పవతి (హిందూపురం), బేబీబాయ్(మడకశిర), వరలక్ష్మి (మడకశిర), ప్రభావతమ్మ (పుట్టపర్తి), తిరుపాలమ్మ (పుట్టపర్తి), శ్రీదేవిబాయి(కదిరి), లక్ష్మీదేవి (కదిరి), అరుణ (ధర్మవరం), బాలమ్మ (ధర్మవరం).
- **రైతు విభాగం:** అధ్యక్షుడిగా పి.శంకర్‌రెడ్డి (పెనుకొండ), ఉపాధ్యక్షులుగా పి.చంద్రశేఖర్‌రెడ్డి (కదిరి), ఎం.కేశవరెడ్డి (ధర్మవరం), జనరల్ సెక్రటరీగా పి.గంగిరెడ్డి (హిందూపురం), నరసింహారెడ్డి (పెనుకొండ), సి.డి నాగేగౌడ్ (మడకశిర), వై.రవీంద్రారెడ్డి (పుట్టపర్తి), బి.వీరనారప్ప (ధర్మవరం), సెక్రటరీలుగా ఎం.రాజారెడ్డి (హిందూపురం), బి. రామకృష్ణ (పెనుకొండ), నాగన్న (మడకశిర), బి.గంగాధర్ (పుట్టపర్తి), వై. శ్రీధర్‌రెడ్డి (కదిరి), నరేష్ (ధర్మవరం), జాయింట్ సెక్రటరీలుగా రఘునాథరెడ్డి (హిందూపురం), కొల్లప్ప (హిందూపురం), వెంకటేషు (పెనుకొండ), లక్ష్మీనరసప్ప (మడకశిర), రమేష్ (మడకశిర), జయమ్మ (మడకశిర), బరీమ్ (పుట్టపర్తి), సుబ్బరాయుడు (పుట్టపర్తి), వై.రమణారెడ్డి (కదిరి), ఎం.బాలకృష్ణానాయక్(కదిరి), జె.పెద్దిరెడ్డి (ధర్మవరం), ఎస్.సురేష్ (ధర్మవరం).
- **విద్యార్థి విభాగం:** అధ్యక్షుడిగా పి.పురుషోత్తమ్‌రాయల్ (ధర్మవరం), ఉపాధ్యక్షులుగా అమరనాథ్‌రెడ్డి (హిందూపురం), శివకుమార్ (పుట్టపర్తి), జనరల్ సెక్రటరీగా సుమన్‌రెడ్డి (పెనుకొండ), చెన్నకృష్ణ (మడకశిర), ఎస్.మహమ్మద్ అలీ (కదిరి), సెక్రటరీలుగా నందీష్ (హిందూపురం), మదార్ శంకర్ (పెనుకొండ), ఇర్ఫాన్ (మడకశిర), దిలీప్‌కుమార్ (పుట్టపర్తి), నవీన్ (కదిరి), జాయింట్ సెక్రటరీలుగా కాదరీస్ (హిందూపురం), సాదిక్ (హిందూపురం), మహేష్ (మడకశిర), ఆయుతుల్లా (మడకశిర), గణేష్ (పుట్టపర్తి), నవీన్‌కుమార్ (పుట్టపర్తి), రాజశేఖర్ (కదిరి), పవన్‌కుమార్ (కదిరి).
- **సాంస్కృతిక విభాగం:** అధ్యక్షుడిగా మారుతీప్రసాదరెడ్డి (పెనుకొండ), ఉపాధ్యక్షులుగా సునీల్‌రెడ్డి (మడకశిర), రామమోహన్(పుట్టపర్తి), జనరల్ సెక్రటరీలుగా మద్దిలేటి (హిందూపురం), మోహన్ (పెనుకొండ), దొడ్డెప్ప (కదిరి), సెక్రటరీలుగా ముద్దరంగప్ప (హిందూపురం), జయపద్మ (మడకశిర), ఈశ్వరయ్య (పుట్టపర్తి), రామిరెడ్డి (కదిరి), జాయింట్ సెక్రెటరీలుగా రామలింగప్ప (హిందూపురం), వేణుగోపాల్ (హిందూపురం), నాగార్జున (పెనుకొండ), నవీన్ (మడకశిర), నంజప్ప (మడకశిర), నరసింహులు(పుట్టపర్తి), సంజీవరాయుడు (పుట్టపర్తి), రామకృష్ణ (కదిరి), వెంకటరమణ (కదిరి) ఉన్నారు.
- **పంచాయతీరాజ్ విభాగం:** అధ్యక్షుడిగా హనుమంతరెడ్డి (మడకశిర), ఉపాధ్యక్షులుగా శ్రీకాంత్‌రెడ్డి (పెనుకొండ), మధుకర్‌రెడ్డి (కదిరి), జనరల్ సెక్రటరీలుగా శంకరప్ప (హిందూపురం), శ్రీనివాసులు (మడకశిర), రఘునాథరెడ్డి (పెనుకొండ), వీరనారప్ప (ధర్మవరం), సెక్రటరీలుగా శేషాద్రిరెడ్డి (హిందూపురం), రాజారెడ్డి (పెనుకొండ), ఆంజనేయులు(మడకశిర), అక్బర్ (కదిరి), చంద్ర (పుట్టపర్తి), పరంధామరెడ్డి (ధర్మవరం), శంకరనాయక్ (ధర్మవరం), జాయింట్ సెక్రెటరీలుగా మూర్తి (హిందూపురం), నాగభూషణ (హిందూపురం), కలీం (పెనుకొండ), రామమోహన్ (పెనుకొండ), రత్నమ్మ (మడకశిర), నాగేంద్రయాదవ్ (మడకశిర), ఆదిబయన్న (కదిరి), రెడ్డెప్పరెడ్డి (కదిరి), రామచంద్ర (కదిరి), శ్రీనివాసులు (పుట్టపర్తి), రమణనాయక్ (పుట్టపర్తి), మహనదేవర (ధర్మవరం), రామాంజనేయులు (ధర్మవరం).
- **వాణిజ్య విభాగం:** అధ్యక్షుడిగా శ్రీనాథ్ (హిందూపురం), ఉపాధ్యక్షులుగా సునీల్‌రెడ్డి (మడకశిర), ఎం.సుధాకర్‌రెడ్డి (పుట్టపర్తి), జనరల్ సెక్రటరీలుగా షాజహాన్‌బాజ్జీ (హిందూపురం), వెంకట నారాయణరెడ్డి (పెనుకొండ), శివకుమార్ (మడకశిర), రామాంజనేయులు (కదిరి), సెక్రటరీలుగా వై.రామకృష్ణారెడ్డి (హిందూపురం), ప్రభాకర్ (పెనుకొండ), అశోక్‌కుమార్ (మడకశిర), సయ్యద్ నజీర్ అహమ్మద్ (కదిరి), రమేష్ (పుట్టపర్తి), జాయింట్ సెక్రటరీలుగా ఈ.మోనేశ్వర్ (హిందూపురం), పల్లెప్ప (హిందూపురం), డి.సి.మారుతి (పెనుకొండ), ప్రభాకరశెట్టి (పెనుకొండ), ఆంజనేయులు (పెనుకొండ), ఎస్.వి. శ్రీనివాస్‌కుమార్ (మడకశిర), ఆర్.కళ్యాణ్ (మడకశిర), వేణుగోపాల్ (కదిరి), అమీర్‌బాషా (కదిరి), కృష్ణానాయక్ (పుట్టపర్తి), శ్రీరాములు (పుట్టపర్తి) నియమితులయ్యారు.